ప్రజాశక్తి

శుక్రవారం 22 ఆగస్టు 2025 8 పేజీలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

ప్రభుత్వ పెద్దలు కాసుల వేటకు అలవాటు పడి అవినీతి తిమింగాలలకు ప్రధానమైన కార్యాలయాలు కట్టబెడుతున్నారనే విమర్శలు ఎదుర్కొంటున్నారు... ప్రభుత్వానికి ఆదాయం తీసుకొచ్చి జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఆదాయానికి గండికొట్టి చర్యలు గత కొంత కాలంగా సాగుతూనే ఉన్నాయి. గతంలో వైసిపి, ఇప్పుడు టిడిపి ప్రభుత్వాలు తమకు అనుకూలమైన వ్యక్తులకు కీలకమైన శాఖ జిల్లా బ్యాధతలు అప్పగిస్తున్నారనే ప్రచారం సాగుతోంది.. జిల్లా కేంద్రంలో ప్రధాన అధికారి బాధ్యత జిల్లా వాసికి ఇవ్వకూడదని ఒకప్పుడు చూసే ప్రభుత్వం. ఇప్పుడు జిల్లాకు చెందిన అధికారులకు బాధ్యతలు అప్పగించి అవినీతికి ఊతమిస్తుందనే ప్రచారం సాగుతోంది. నెల్లూరు జిల్లా టిపి గూడూరుకు చెందిన ఓ అధికారికి కేవలం నాలుగేళ్ల అనుభవం ఉంది. ఆమె పనిచేసిన రెండు చోట్ల అవినీతి అధికారిగా పేరు తెచ్చుకున్నా అలాంటి వ్యక్తిని జిల్లా రిజిష్ట్రార్‌గా (డిఆర్)గా తీసుకొచ్చి, తమ పనులు చక్కబెట్టుకోడానికి అధికారపార్టీకి చెందిన కొందరు ప్రజా ప్రతినిధులు ప్రయత్నాలు చేస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర స్థాయిలో చక్రం తిప్పి , నేడు, రేపో బాధ్యతలు తీసుకుం టుం దనే ప్రచార నేపథ్యంలో ఆశాఖలోని పలువురు అధికారులు గొల్లుమంటున్నట్లు తెలుస్తోంది.

'డిఆర్' కోసం కుర్చీ ఆట..!

- చక్రం తిప్పుతోన్న అధికారి
- నాలుగేళ్ల సీనియార్టీ, పదవి కోసం పాకులాట
- ఇద్దరు ప్రజా ప్రతినిధుల సిఫార్సు
- మంత్రి ఆఫీసులో కాసుల గలగల

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

రాష్ట్రం అప్పుల ఊబిలో ఉంది. ప్రభుత్వానికి ఆదాయం తెచ్చిపెట్టే ప్రధాన శాఖ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్... జిల్లా అంత్యంత వేగవంతంగా అభివృద్ధి చెందుతోంది... రియల్ ఏస్టేట్ వ్యాపారం ప్రతి రోజూ కోట్లలో జరుగుతోంది...అదే స్థాయిలో రిజిస్ట్రేషన్ శాఖలో పర్సంటేజ్‌లు సర్వసాధారణంగా మారిపోయింది... జిల్లా వ్యాపితంగా 14 సబ్

రిజిస్ట్రేషన్ కార్యాలయాలున్నాయి.. ఇక్కడ సంవత్సరాల కొద్ది కొందరు వ్యక్తులు తిష్టవేసి, ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి గండికొడుతున్నారు... ప్రతి ఫైలుకూ ఒకరేటు.. రోజు భారీగా ఆదాయం లేనిదే ఇంటికి పోని పరిస్థితులున్నాయి. జిల్లా వ్యాపితంగా సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అవినీతి, అక్రమాలకు పెద్దపీట వేశారనే ప్రచారం ఉంది. జిల్లా అధికారిగా సొంత జిల్లాకు చెందిన వ్యక్తులను నియమించడం సరికాదు.. స్నేహితులు, బందుపీతి, స్వలాభం

మిగతా 2లో

'డిఆర్' కోసం కుర్చీ ఆట..!

(మొదటి పేజీ తరువాయి)

ఉంటుందని భావించి పోస్టింగ్‌లు ఇవ్వరు. జిల్లాలోని ప్రధాన రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఇది వర్తించదు.2021-2024 ఆగస్టు వరకు జిల్లాకు చెందిన బాలాంజనేయులు జిల్లా రిజిస్ట్రార్‌గా పనిచేశారు. వైసిపి ప్రభుత్వంలోని కొందరు పెద్దలు ఆయనను ఇక్కడకు తెచ్చుకొని తమ పనులు చక్కపెట్టుకున్నారనే ప్రచారం ఉంది. 2024 ఆగస్టులో ఆయన ఇక్కడ నుంచి ఒంగోలుకు బదిలీ అయి వెళ్లారు. ఇక్కడ పోస్టును భర్తీ చేయకుండా ఆయనను ఇన్‌ఛార్జ్ రిజిస్ట్రార్‌గా కొనసాగిస్తున్నారు. టిడిపి ప్రభుత్వం వచ్చినా ఆయన మాట కొనసాగుతూనే ఉంది...

చక్రం తిప్పుతోన్న అధికారిని..!

ప్రభుత్వ శాఖలో ఆదాయం వచ్చే శాఖ కావడంతో కొందరి అధికారుల కన్ను జిల్లా రిజిస్ట్రార్ పదవిపై పడినట్లు తెలిసింది. టిపి గూడూరు మండలం, వరిగొండకు చెందిన అధికారిణి 2005 గ్రూప్ ద్వార ఉద్యోగం వచ్చింది. ఎసిటిఒగా బాధ్యతలు నిర్వహిస్తుంది. 10-99 డిపార్ట్‌మెంట్ కింద రాష్ట్ర వ్యాపితంగా 15 మంది అధికారులు సుప్రీంకోర్టును ఆశ్రయించినట్లు తెలిసింది. తమ చదవుకు తగ్గ ఉద్యోగం ఇవ్వలేదని ,తమకు న్యాయం చేయాలని కోర్టును కోరారు. ఈ నేపథ్యంలో నాలుగేళ్ల క్రితం కోర్టు ఆదేశాల మేరకు సబ్ రిజిస్ట్రార్‌గా అవకాశం కల్పించారు. తొలుత అల్లూరు సబ్ రిజిస్ట్రార్‌గా రెండన్నరేళు ప్రస్తుతం ముత్తుకూరులో ఒకట్నర సంవత్సరం నుంచి పనిచేస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం పనిచేస్తున్న చోట అనేక అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. రిజిస్ట్రార్ శాఖలో కేవలం నాలుగు సంవత్సరాలు మాత్రమే అనుభవం ఉన్న ఆ అధికారి జిల్లా రిజిస్ట్రార్ పోస్టుపై కన్నేసినట్లు తెలుస్తోంది. దీంతోపాటు మరో నెలలో సెలవుపై వెళ్లనున్న ఆడిట్ డిఆర్ పోస్టుకు ఇన్‌ఛార్జ్ తానే అన్న ప్రచారం జిల్లా వ్యాపితంగా పెట్టినట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకు తాను పనిచేసిన చోట్ల ఆమెపై అనేక విమర్శలున్న నేపథ్యంలో జిల్లా అధికారిగా వస్తే తమ పరిస్థితి ఏమిటనే ఆందోళన ఆశాఖ అధికారులు, సిబ్బందిలో ఉన్నట్లు సమాచారం. జిల్లా రిజిస్ట్రార్, ఆడిట్ రిజిస్ట్రార్ రెండు తనకే వస్తున్నాయని ప్రచారం చేసుకుంటుందని ఆశాఖలో ప్రచారం సాగుతోంది.

మంత్రి కార్యాలయంలో కాసుల గలగల...!

స్టాంప్స్, అండ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ప్రతి రోజూ కోట్లలో వ్యాపారాలు, లక్షల్లో ముడుపులు అందుతుండడంతో ఇక్కడ పోస్టుల కోసం కొందరు అధికారులు భారీగా ఖర్చు చేస్తున్నట్లు తెలుస్తోంది. మహిళా అధికారి తన పోస్టు కోసం జిల్లాకు చెందిన ఇద్దరు ఎంఎల్‌ఎలు సిఫార్సు చేసినట్లు తెలిసింది. ఈ లేఖల అధారంగా రాజధానిలో ఉండే మంత్రి కార్యాలయం చకచక పావులు కదిపినట్లు తెలుస్తోంది.. ఇందుకోసం భారీగా ఖర్చు చేశారనే ప్రచారం జిల్లా వ్యాపితంగా ఆశాఖలో చక్కర్లు కొడుతుంది. అనుభవం లేని అధికారి, సొంత జిల్లాకు రావడానికి చూస్తే ఆ మాత్రం ఖర్చులుంటాయనే ఆశాఖలోని వ్యక్తులు చెవులు కొరుక్కొంటున్నారు. వైసిపి ప్రభుత్వంలో అప్పటి నాయకులు స్థానికుడైన బాలాంజనేయులకు ఇక్కడ నాలుగేళ్ల పనిచేసే అవకాశం కల్పించారు. అదే బాటలో ప్రస్తుత కూటమి ప్రభుత్వం సొంత జిల్లాకు చెందిన మహిళా అధికారిణి ఇక్కడకు తీసుకురాడానికి చకచక ఏర్పాట్లు సాగుతున్నట్లు ప్రచారం సాగుతోంది. వాస్తవాలు గ్రహించి ప్రభుత్వం వ్యవహరించాలని ఆశాఖలోని సిబ్బంది, ఉద్యోగులు కోరుతున్నట్లు సమాచారం.

ఐటిఐలో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరణ

కందుకూరు :కందుకూరు ప్రభుత్వ పారి(శామిక శిక్షణా సంస్థలో 2025- 2026 ఏడాదికి గానూ గాను మొదటి,రెండవ విడత వివిధ ట్రేడుల్లో ఖాళీ సీట్లకు మూడో విడత ప్రవేశాలకు ఆన్‌లైన్ దరఖా స్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ఎం.వి.నాగేశ్వరరావు తెలిపారు. వరాలకు :9704018584 సంప్రదించాలని కోరారు.

స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా విస్తృత పోరాటాలు

రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

ప్రజాశక్తి-నెల్లూరు :కూటమి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని, అందులో భాగంగానే స్మార్ట్ మీటర్లు ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేస్తుందని పలు పార్టీలు, ప్రజాసంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. గురువారం నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో వామపక్షపార్టీలు సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎంఎల్ ,సిఐటియు, డివైఎఫ్ఐ, ఐద్వా, రైతు సంఘాలు, ప్రజాసంఘాలు సంయుక్త ఆధ్వర్యంలో విద్యుత్ ఛార్జీల భారాలు.. స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలి' అన్న అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించాయి. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, రాంబాబు, ఎ.పి రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య, సిపిఎం రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యిదర్శి ఎం.పుల్లయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు పి.శ్రీరాములు, వ్యవసాయ కార్మిక

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమరాజు, సిపిఐ రైతు సంఘం నాయకులు షేక్ షాన్వాజ్ , పలువురు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యుత్ సంస్కరణల పేరుతో స్మార్ట్ మీటర్ల ఏర్పాటును వ్యతిరేకిస్తూ నిర్వహిస్తున్న ఉద్యమాలను రానున్న కాలంలో మరింత ఉధృతం చేయాలని పిలుపు నిచ్చారు. స్మార్ట్ మీటర్లు ఏర్పాటుకు, పెంచిన విద్యుత్ బిల్లులకు (ట్రూఆప్, సర్దుబాటు ఛార్జీలు)లకు వ్యతిరేకంగా దశల వారీగా పోరాటం చేసినప్పటికీ ఇప్పటి వరకు రూ. 15వేల 500 కోట్ల మేర ప్రభుత్వం ప్రజలపై ఆర్థిక భారాలు మోపిందన్నారు. గతంలో వైసిపి ప్రభుత్వం వ్యవసాయ విద్యుత్తు సర్వీసులకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తే ఆ ఆలోచన విరమించుకొనేలా పెద్దఎత్తున రైతులు పోరాటం చేశారని గుర్తు చేశారు. ఎన్నికల ప్రచార సభల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీ ఇచ్చిందని, నేడు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తుందన్నారు. విద్యుత్తు ఛార్జీలను పెంచి ప్రజలపై భారాలు మోపుతున్నారన్నారు. స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేసే ఆలోచన విరమించుకోవాలని కోరుతూ న్యాయస్థానాన్ని ఆశ్రయించిన మాజీ మంత్రి, ప్రస్తుత ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడక పోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రభుత్వం పరోక్షంగా స్మార్ట్ మీటర్ల పేరుతో ఆర్థిక దోపిడీకి పాల్ప డుతుందన్నారు. ఈ నేపథ్యంలో దీర్ఘకాలిక కార్యాచరణ రూపొం దించుకొని ప్రజా మద్దతు కూడగట్టుకుని సదస్సులు, సెమినార్లు, ప్రజాభిప్రాయ సేకరణ, సంతకాల సేకరణ వంటి కార్యక్రమాలతో స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు వ్యతిరేకంగా పోరాటాలను తీవ్రతరం చేసి ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు నిర్ణయించారు.

మున్సిపల్ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి

ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రూరల్ కమిటీ

మాట్లాడుతున్న మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - నెల్లూరు ::మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రూరల్ కమిటీ డిమాండ్ చేసింది. గురువారం నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రూరల్ కమిటి మూడో మహాసభ నిర్వహించారు.ఈ మహాసభ ప్రారంభోత్సవానికి ముందుగా సిఐటియు జెండాను సీనియర్ నాయకులు పోలిమి నరసింహారెడ్డి ఆవిష్కరించారు. అనంతరం జరిగిన మహాసభలో మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కె .పెంచల నరసయ్య, సిఐటియు నగర కార్యదర్శి జి నాగేశ్వరరావు మాట్లాడారు. మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని ,కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో 17 రోజుల సమ్మె సందర్భంగా మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేస్తామని, 60 సంవత్సరాలు దాటిన కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పిస్తామని, చనిపోయిన కార్మికులకు ఎక్స్‌గ్రేషియా చెల్లిస్తామని హామీ ఇచ్చారన్నారు. కానీ నేటికీ ఆ సమ్మె కాలపు ఒప్పందాలను అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం నమ్మకనిరెత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

నూతన కమిటీ ఎన్నిక

అనంతరం 57 మందితో నూతన కమిటీ ని మహాసభ ప్రతినిధులు ప్రకటించారు. ఆఫీస్ బేరర్స్ గా 18 మందిని ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు.ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రూరల్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా సిహెచ్ సుజాతమ్మ, ఏ దేశమూర్తి, కోశాధికారిగా టీ .వజ్రమ్మలను ఏకగ్రీవంగా మహాసభ ఎన్నుకున్నది.ఈ కార్యక్రమంలో సిపిఎం నగర రూరల్ కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, కొండా ప్రసాద్ ,సిఐటియు నాయకులు ఎం సుధాకర్, నాగేశ్వర్రెడ్డి, పి సూర్యనారాయణ, శివాజీ ,మాలకొండయ్య ,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం సునీల్ ,రమాదేవి, నాగేశ్వరరావు, కామాక్షమ్మ, మనోజ్ పాల్గొన్నారు.



నూతన కమిటీ నాయకులు

నోట్ పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు :చేయి చేయి కలుపుదాం ఆపదలో ఉన్న వారిని ఆదుకుందాం అనే నినాదంతో శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారి ఆధ్వర్యంలో పట్టణంలోని సింహాద్రి నగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మహదేవ్ హార్డ్వేర్, గ్లాస్ అండ్ ప్లైవుడ్ కందుకూరు వారి సహకారంతో రెండు కూలింగ్ వాటర్ క్యాన్లు, శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ సభ్యుల సహకారంతో నోటు పుస్తకాలు, పెన్సిల్లు,పెన్నులు,బిస్కెట్లు గురువారం అందజేశారు. ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయల మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు మాట్లాడారు. పభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు కూలింగ్ వాటర్ క్యాన్లు, నోటు పుస్తకాలు అందజేయటం ఎంతో మంచి కార్యక్రమన్నారు.సొసైటీ నిర్వాహకుల సేవలను ఆయన అభినందిచ్చారు. సొసైటీ అధ్యక్షులు రవ్వా శ్రీనివాసులు, సభ్యులు గోనుగుంట వేణు గోపాలరావు ఉన్నారు. అదేవిధంగా శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారు శ్రీనగర్ కాలనీలోని వృద్ధ దంపతులకు బియ్యం,నిత్యావసర సరుకులను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు.

రమణయ్యకు శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కందుకూరు :రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన నామినేటెడ్ పదవులలో పొన్నలూరు మండలం , మంగప టిరివారిపాలెం గ్రామం టిడిపి సీనియర్ నాయకులు మన్నెం రమణయ్యకు ముప్పాళ్ళ పిఎసిఎస్ చైర్మన్‌గా అవకాశం కల్పించిన సంగతి తెలిసిందే. గురువారం ముప్పాళ్ళ సొసైటీ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే , ఎండ్లూరి మల్లిఖార్జున , నల్లెపోగు సైమన్ తదితరులు హాజరై రమణయ్యకు శుభాకాంక్షలు తెలిపారు.

కందుకూరు అభివృద్ధికి సహకరించండి..

సబ్ కలెక్టర్‌కు మాజీ ఎంఎల్ఎ దివి శివరాం విజ్ఞప్తి

ప్రజాశక్తి-కందుకూరు

సబ్ కలెక్టర్ హిమ వంశిని కందుకూరు నియోజకవర్గ అభివద్ధి మండలి అధ్యక్షులు, మాజీ ఎంఎల్ఎ డాక్టర్ దివి శివరాం, వైస్ ప్రెసిడెంట్ పాలేటి కోటీశ్వరరావు ,కమిటీ కన్వీనర్ మాధవరావు, కన్వీనర తోకల వెంకటేశ్వర్లు గురువారం కలిసి మాట్లాడారు. కందుకూరు అభివద్ధి మండలికి సంబంధించిన కార్యక్రమాలు ఆయనకు వివరించారు. రాళ్లపాడు ప్రాజెక్టు మంచినీటి సరఫరా ,కందుకూరు తహాశీల్దార్ ర్యాలయంలో పెట్రోల్ బంక్ నిర్మాణం ఆపడం గురించి, కందుకూరు శ్రీ అంకమ్మ తల్లి దేవాలయం వద్ద నిర్మాణంలో ఉన్న భవనాల పరిస్థితిని గురించి, తిరుణాలకు ఆ భవనాలు ఆటంకం కలిగించడం గురించి వివరించారు. కరేడు భూసేకరణ గురించి కూడా ఆయనతో మాట్లాడారు.

సబ్ కలెక్టర్‌తో మాట్లాడుతున్న దివి శివరాం

తరచూ తాము కందుకూరు అభివద్ధిని గురించి కలుస్తుంటాం మీరు మాకు సహకరించండి అని కోరారు. అందుకు ఆయన అంగీకరించారు. యువకు డైనటువంటి ఆయన సేవలు కందుకూరు అభివద్ధికి కచ్చితంగా దోహద పడతాయని శివరాం పేర్కొన్నారు.

బలవంతపు భూసేకరణను వ్యతిరేకిస్తున్నాం..

ప్రజాశక్తి -ఉలవపాడు

:కరేడులో బలవంతపు భూసేకరణను వ్యతిరేకిస్తున్నామని గిరిజన సంఘాలు(యానాదలు) మహా కూటమి నాయకులు కత్తి బాలకోటయ్య పేర్కొన్నారు. గురువారం గిరిజన సంఘాలు ఇక్కడ సమావేశమయ్యాయి. ఈ సందర్భంగా బాలకోటయ్య మాట్లాడుతూ కరేడు రెవెన్యూ పంచాయతీ పరిధిలో నివసి స్తున్న గిరిజనులు (యానాదులు) అంతా కరేడు రైతులను నమ్ముకుని వారి పొలంలో పనిచేసుకుంటూ జీవనోపాధి కొన సాగిస్తున్నారన్నారు. వారంతా తమ, తాతలు ముత్తాతల నుంచి వచ్చిన కొద్దిపాటి భూములను సాగు చేసుకుంటూ కరేడు రైతులను ఆధారం చేసుకుని జీవనం సాగిస్తున్నారన్నారు. వలస జీవులైన తామ స్థిరంగా నిలబడి ఉండడానికి కారణం పచ్చని పొలాలే అన్నారు. అటువంటి భూములపై కూటమి ప్రభుత్వం చేస్తున్న కుట్రను గిరిజనులందరూ తిప్పి కొట్టాలని సమావేశంలో నిర్ణయిం చుకున్నామన్నారు. ఈ సందర్భంగా సేవ్ కరేడు.. సేవ్ ల్యాండ్ అంటూ సెంటు భూమికూడా కార్పొరేట్ సంస్థలకు ఇచ్చేది లేదని ముక్తకంఠంతో చెప్పారు. చేవూరు వెంకటేశ్వర్లు, చేవూరి కోటయ్య, కత్తి శ్రీను, కత్తి రాము, చేవూరి కష్ణ, చేవూరి త్యాగరాజు, చౌటూరి మాధవరావు, కత్తి వీరరాఘవులు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్ కార్యాలయంలో ఆర్‌డిఒ తనిఖీ

ప్రజాశక్తి-కొడవలూరు :స్థానిక రెవెన్యూ కార్యాలయాన్ని గురువారం ఆర్‌డిఒ సన్నీ వంశీకృష్ణ తనిఖీ చేశారు. సందర్భంగా ఆయన పలు రికార్డులను పరిశీలించారు. రికార్డు రూము ను పరిశీలిం చారు. రికార్డులను సక్రమంగా భద్ర పరచా లన్నారు.ఆయన వెంట తహశీల్దార్ కె స్ఫూర్తి రెడ్డి, డిటి,, విఆర్‌ఒలున్నారు.

జనరల్ నోటీసు

నా క్లయింట్ అయిన **Piramal Capital & Housing Finance Ltd.,** రామలింగాపురం, నెల్లూరు బ్రాంచ్ తరపున **బ్రాంచ్ మేనేజర్** అను వారు ఇచ్చిన వివరముల మేరకు యిందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా:- నా క్లయింట్‌కు కస్టమర్స్ అయిన **1. చీదెళ్ళ వెంకట సందీప్,** తండ్రి **దయాకర్, 2. చీదెళ్ళ రోహిత్,** తండ్రి **దయాకర్,** వీరి నివాసం: డోరు నెం.26-2-2186-1రు, వెంకట రెడ్డి నగర్, వేదాయపాళెం, నెల్లూరు సిటీ అను వారలు ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని తనఖా ఉంచి ఋణ సౌకర్యం పొందుటకు నా క్లయింట్‌ను సంప్రదించినారు. సదరు **వెంకట సందీప్, రోహిత్** గార్లకు క్రింది షెడ్యూలు ఆస్తి వారి తండ్రిగారైన **చీదెళ్ళ దయాకర్,** తండ్రి లేట్ **సుబ్రహ్మణ్యం** గారు రిజిష్టర్డు **శెటిల్‌మెంటు పత్రం తేది: 09-03-2023 డాక్యుమెంట్ నెం.3316/2023** ద్వారా చెందజేసినారని, సదరు **దయాకర్** గారికి క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తి ఆయన పిన తండ్రిగారైన **చీదెళ్ళ జనార్ధనయ్య** గారు **Andhra Pradesh Industrial Infrastructure Co., Ltd., Hyderabad** తరపున నెల్లూరు జోనల్ మేనేజర్ గారి వద్ద నుండి రిజిష్టర్డు **విక్రయ పత్రం తేది: 08-09-1994 డాక్యుమెంటు నెం.5015/1994** ద్వారా కొనుగోలు చేసుకొనిన ఆస్తిని సర్వ సంపూర్ణ హక్కులతో అనుభవించుకొనుచూ సదరు ఆస్తిని, మరికొన్ని ఆస్తులను కలిపి **తే16-08-2016ది**న ఒక వీలునామాను వ్రాయించి ఉన్నారు. దరిమిలా సదరు **చీదెళ్ళ జనార్ధనయ్య** గారు **తే18-08-2016 దిన** కాలము చేసినారని వారి మరణానంతరం వారు వ్రాయించిన వీలునామా ప్రకారం సదరు దయాకర్ గారికి సదరు ఆస్తి లభ్యపడినదని చెప్పుచున్నారు. మరియు క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవ్వరికేని ఎటువంటి హక్కులు గానీ, ఆడుమానములు గానీ మరియు ఏ ఇతరములైన అభ్యంత రములు ఉన్నయెడల ఈ ప్రకటన వెలువడిన తేది నుండి 15 రోజులలోపల సరియగు ఆధారములతో తెలుపుకోవలసినది. లేనిచో నాక్లయింట్ **Piramal Capital & Housing Finance Ltd.,** నెల్లూరు వారు సదరు **చీదెళ్ళ వెంకట సందీప్, చీదెళ్ళ రోహిత్** గార్లకు ఋణము మంజూరు చేసెదరు. తదుపరి వచ్చు ఆక్షేపణలు నా క్లయింట్‌ను బద్ధగించవు.

ఆస్థి షెడ్యూలు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ యిలాకా, నెల్లూరు సబ్-రిజిస్ట్రారు, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో చేరిన వేదాయపాళెం, సర్వే నెం.32/2 రు లోని భూమిని లే-అవుట్ చేయబడిన ప్లాను దాఖలా ప్లాట్లు ప్రస్తుతం వార్డు నెం.26-2 రు, ఉడ్ కాంప్లెక్స్ అను ప్రదేశములోని డోరు నెం.1999 రు, IALA వారి PTI NO: WNL14Z0070 గా నాకు హక్కు కలిగి మీకు చెందజేసిన ప్లాటు నెం.78 రు, విస్తీర్ణం 817.78 చ॥గ॥లు స్థలమున్ను, అందులోని 03 అంకణములు లేక 216 చ॥అ॥లు ఎ.సి.సి. రేకుల షెడ్డు, వగైరాలకు **హద్దులు: తూర్పు:** ప్లాటు నెం.77 రు తాలూకు స్థలం, **దక్షిణం:** యితరుల భూమి, **పడమర :** ప్లాటు నెం.78 రు తాలూకు స్థలం, **ఉత్తరం:** 50 అడుగులు వెడల్పు గల రోడ్డు. యీ హద్దులలోని 817.78 చ॥గ॥లు స్థలమున్ను, అందులోని 03 అంకణములు లేక 216 చ॥అ॥లు ఎ.సి.సి. రేకుల షెడ్డున్ను, యీ షెడ్డుకు అమర్చిన యావత్తు వస్తుపరికరాలున్ను, హెచ్.యస్.సి.నెం.41149 రు గల కరెంటు మీటరు, డిపాజిట్టు, వైరింగ్, వగైరాలన్ను, యిందుకు సంబంధించిన మామూలు రాకపోకలు వగైరా యావత్తు యీజ్‌మెంటు సర్వ హక్కులతోటి.

M.Mushtaq Ahmed, M.B.A., B.L.,
Advocate, D.No. 23-1-957, Mulapet,
Nellore-524003, Cell: **9441443110**

In The Court of The Principal Senior Civil Judge : Nellore
I.P.No. 59 / 2025

Manubolu Mohan - Petitoner
Vs
1. The Manager, RBL Bank Ltd, Magunta Layout, Nellore.
2. The Branch Manager, State Bank of India, Vedayapalem, Nellore.
3. The Manager, Aditya Birla Finance Ltd., Nellore.
4. The Manager M/s. Indusland Bank, Pogathota, Nellore.
5. The Branch Manager, YES Bank, Somasekharapuram, Nellore-1.
6. The Branch Manager, HDFC Bank, Vedayapalem, Nellore.
7. The Manager, The Balaji Finance Ltd., Magunta Layout, Nellore.
8. The Manager, The Hero Finance Ltd., Balaji Nagar Main Road, Nellore.
9. Malathi Sai Bramham, Nellore.
10. Gangasani Lakshmi Sasank, Nellore.
- Respondents

జనరల్ నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా పై నెంబరు పిటిషనరు అయిన **Manubolu Mohan** దివాలా తీసినందున ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుతూ పై కోర్టులో **I.P. No. 59/2025** ను పిటిషన్ దాఖలు చేసియున్నందున సదరు I.P. పిటిషన్ లో ఎవ్వరికైనను ఎలాంటి ఆక్షేపణలు ఉన్న యెడల **తేది: 4-11-2025** న వాయిదా వేసియున్నారు. ఆరోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కొనవలసింది యావన్మందికి తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
G.Rajagopal Reddy, B.Com., B.L.,
A.Bala Gangadhara Rao, M.A., B.L.,
పిటిషనర్ తరపు అడ్వకేట్స్, నెల్లూరు.

IN THE COURT OF THE SEVENTH ADDITIONAL DISTRICT JUDGE, GUDUR
O.S.No. 94 of 2014

PELLAKURU SAGAR alias **SARAN SAGAR** - Plaintiff
Vs
(1) PELLAKURU LAKSHMINARASA REDDY (died on 06-02-2011) and 04 others - Defendants

NOTICE

To
(4) DEVIREDDY DHEERAJ REDDY,
S/o Late **Bhaskar Reddy,**
C/o Penaka Sudhakar Reddy,
PANCHEDU village & post-524 306.
(5) KOMMETA DIVYA,
W/o **Uma Maheswara Reddy,**
C/o Penaka Sudhakar Reddy,
PANCHEDU village & post-524 306

Whereas the Plaintiff herein preferred O.S.No. 94 of 2014 on the file of this Honorable Court, and impleaded you as Defendants 4 and 5, you are hereby called upon to appear before the Honorable Court on **02-09-2025** either in person or through counsel by **10-30 a.m** on the said day and answer the claim, failing which the matter will be decided exparte.

P. RAGHU RAMI REDDY
Advocate for the Plaintiff

దళితులపైన దాడులు అరికట్టాలి

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలో దళితులపై జరుగుతోన్న దాడులను అరికట్టాలని, వారికి న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం , కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం, వడ్డెర వత్తిదారుల సంఘం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చేజర్ల మండలం, మడపల్లి గ్రామంలో దళిత మహిళ అయినా లింగంగుంట వసంతమ్మ గత 15 సంవత్సరాలుగా గ్రామంలో ఖాళీగా ఉన్న ఏటి ప్రారంభపు భూమిని రెండు ఎకరాలు సాగు చేసుకుని జీవిస్తుందన్నారు. ఈమె విధవరాలు ఇది ఓర్చుకోలేని అదే గ్రామానికి చెందిన చలమల సుబ్బారెడ్డి అనే అగ్రకుల చెందిన అధికార పార్టీ నాయకుడు కొంతమంది ఆయన అనుచరులు కలిసి వసంతమ్మ మీద దాడి సాగు చేసుకుంటున్నా భూమిని ఆక్రమించాలని ప్రయత్నం చేశాడు. ఆమె ఆసుపత్రిపాలై వైద్యం చేసుకుని ఉందన్నారు. సదరు భూస్వాముల నుండి వసంతం రక్షణ కల్పించి ఏటి ప్రారంభవకు భూమిలో వసంతమ్మకు హక్కు కల్పించాలని, అదేవిధంగా సైదాపురం మండలం కమ్మవారిపల్లె గ్రామానికి చెందిన వడ్డెర కులానికి చెందిన తురక మస్తాన్ గత 40 సంవత్సరాలుగా కొండ పోరంబోకు భూమి భూమిని సాగు చేసుకుని నిమ్మ చెట్లు వేసుకున్నాడు. ఇది ఓర్వలేని ఆ గ్రామ తెలుగుదేశం అధికార పార్టీ నాయకుడు పల్లెటి వెంకటేశ్వర్లు నాయుడు రెవెన్యూ అధికారులకు అబద్ధపు మాటలు చెప్పి అధికారుల నమ్మించాడు. అధికారులు అసలు నిజాలు పరిశీలించకుండా గత నెల 26వ తేదీన పోలీసులు తీసుకెళ్లి మస్తాన్ కుటుంబ సభ్యులను బంధించి రాపూర్ పోలీస్ స్టేషన్ లో పెట్టి జెసిబి లతో నిమ్మకాయలుకోతకు వచ్చిన 650 నిమ్మ చెట్లను జెసిబి లతో ఉదయం నుండి సాయంత్రం వరకు పీకించి వేశారు. అతను పేదవాడు పైన అధికారులు చర్యలు ఖండించాలని అతనికి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య, జిల్లా అధ్యక్షుడు జొన్నలగడ్డ వెంకమరాజు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆలూరు తిరుపాలు, వడ్డెర వత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గుంజి దయాకర్, జిల్లా అధ్యక్షుడు కోటకొండ వెంకటేశ్వర్లు, సైదాపురం ఏరియా సిపిఎం నాయకులు అల్లాడి గోపాల్, బాధితురాలు లింగంగుంట వసంతమ్మ, తురక మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు

In the Court of VI Judge Small Causes at Chennai
M.C.O.P.No. 1186 of 2025

Kamalraj Vidyaakar ... **Petitioner**
-Versus-
1. M/s.Mithra Car Rentals,
2. M/s.Cholamandalam Ms General Insurance Co.Ltd., ... **Respondents**

To
M/s. Mithra Car Rentals, Prop: Pradeep D.V. New No.30/11, Old. No.35, GNT Road, Tada, Khandriga, Nellore Urban, SPSR Nellore District, Andhra Pradesh, PIN - 524401.

Take notice that the above case was posted for hearing on 12.09.2025 for your appearance before the Hon'ble VI Judge, Small Causes Court. Kindly make your presence before the Hon'ble VI Judge, Small Causes Court, Chennai on 12.09.2025 either in person or through your Counsel at about 10.30 a.m failing which the matter will be heard and decided in your absence.

Mr.S.R.MUKESH ARAVIND,
COUNSEL FOR PETITIONER

IN THE COURT OF THE X ADDITIONAL DISTRICT JUDGE: TIRUPATI
A.S.NO.60 / 2023

C.P.Govindaraju ...Appellant
V/s
B.Muralidhar Babu, & 2 Others ...Respondents

APPEAL NOTICE TO RESPONDENT NO.3

R3) Jadapalle Muniraja, Junior Telcom Officer, (Out Door Cables), S/o J.Kuppaswamy, O/o Divisional Engineer, Telecom, BSNL, besides Collector Office, Nellore town, S.P.S.Nellore District,

The above appeal which was preferred by the appellant/ 1st Defendant against you aggrieved against the Judgment and Decree of the Learned Principal Senior civil Judge, Tirupati made in O.S.No.701 of 2014 dated 21st day of March 2023 is stands posted to 10-09-2025 for your appearance either in person or through Advocate to raise objections if any, else the matter will be decided exparte.

P.HEMACHANDRA REDDY
Advocate
19-45-S9-236, BAIRAGIPATTED, TIRUPATI

పారిశుధ్య పనుల పరిశీలన

ప్రజాశక్తి-కొడవలూరు :మండలంలోని రామన్నపాలెం గ్రామపంచాయతీ పరిధి లోని పారిశుధ్యం పనులను గురువారం కావలి డివిజన్ అభివృద్ధి అధికారి విజయ్ కుమారు పరిశీలించారు. ఉదయం చెత్త సేకరణ విధా నాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. తడి చెత్త పొడి చెత్త రెండు వేరువేరుగా సేకరించాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు అదేవిధంగా ప్రజలకు కూడా అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ఆయన వెంట స్థానిక ఎంపీడీఓ వెంకట సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి సురేష్‌లున్నారు.

మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కొడవలూరు :ఈనెల 24 ఆదివారం నిర్వహిస్తున్న కొడవలూరు మండ లం, సిఐటియు ఏడవ మహా సభలను జయప్రదం చేయాలని కొడవలూరు మండలం సిఐ టియు కార్యదర్శి తలారి నరసింహులు కోరారు. కొడవలూరు మండలం మహా సభలను ఆదివారం కోవూరు ఏఎంసి మార్కెట్ యార్డు లో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ మహాసభలకు సి ఐ టియు కార్మికులు అందరూ పాల్గొని మహాసభలను జయ ప్రదం చేయాలని కోరారు.

వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-కోవూరు:కోవూరులోని కొత్తూరు ప్రాంతానికి చెందిన కె. శశి కుమార్(45) కుటుంబ సమస్యలతో గురువారం పొలాల్లో ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీ సులు చెప్పిన వివరాలు ప్రకారం.. కొత్తూరు ప్రాంతానికి చెందిన శశి కుమార్ ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో కుటు ం బలో ఆర్థిక సమస్యలు ఎక్కువ కావడంతో తట్టుకోలేక గురువారం మద్యంలో విషం కలుపుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు పొలాల్లో ఉన్న రైతులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో హెడ్ కానిస్టేబుల్ రషీద్ సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి కేసు నమోదు చేశారు. కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. '

ఉద్యానవన పంటల సాగుపై దృష్టి

ప్రజాశక్తి-కోవూరు: ఉద్యానవన పంటల సాగుపై కూడా రైతులు దృష్టి సారించేలా గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రత్యేక చొరవ తీసు కోవాలని జిల్లా వ్యవసాయా ధికారిణి సత్యవాణి అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువా రం కోవూరు వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాలకు సంబం ధించిన గ్రామ వ్యవసాయ సహాయకులు ఉద్యానవన శాఖ స హాయకులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు.

ఆలయ భూముల వేలం వాయిదా

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

ధర్మకర్త తీరుపై ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేయడంతో జరగాల్సిన ఆలయ భూముల పాటలు వాయిదా పడ్డాయి. వివరాల్లోకి వెళితే... మండలంలోని వరిగొండ దేవళాల మిట్ట ప్రాంతంలో వెలసిన బ్రహ్మేశ్వర స్వామి భూములకు గురువారం వేలం పాటలు నిర్వ హించాల్సి ఉంది.ఇప్పటి వరకు పెట్టిన ఖర్చు ల లెక్కలు చెప్పి పాటలు నిర్వహించాలని స్థానికులు డిమాండ్ చేశారు. దాంతో వేలం పాటలు వాయిదా పడ్డాయి. దేవాదాయ ధర్మదాయ శాఖకు సంబంధించిన శ్రీ బ్ర హ్మేశ్వర స్వామి ఆలయానికి 13 ఎకరాల 50 సెంట్లు భూములున్నాయి. ఈ ఆలయానికి సంబంధించి ధ ర్మకర్తలుగా చెప్పుకుంటున్న వారి స్వాధీనంలో వేలం పా టలు నడుస్తున్నాయి.

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore
O.S.No. 368 / 2023

Union Bank of India Erstwhile **Andhra Bank,** A.K. Nagar Branch, Nellore, Represented by its **Branch Manager** - Plaintiff
Vs
27 Brands Menswear, Prop. **Nadella Lakshmi Rajyam** - Defendant

Notice

To,
27 Brands Menswear,
Prop. **Nadella Lakshmi Rajyam,**
W/o **Dupati Varjrapani,**
D.No. 494, Upstairs, ICEBURG,
Maguntalayout, Nellore City,
SPSR Nellore District-524003.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే26-08-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

Sk. Yasdani, B.Com., L.L.B.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **94403 90245**

In the Court of the III Addl. Junior Civil Judge : Nellore
O.S.No. 1120 / 2022

M/s. Canara Bank, Main Branch, Jonnalagaddavari Street, Trunk Road, Nellore, Represented by its **Branch Manager** - Plaintiff
Vs
1. Mugada Lakshmi Kumari and another - Defendants

Notice

To,
D1. Mugada Lakshmi Kumari, W/o Late **Mugada Satyanarayana,** residing at Door No.4-1-481/A45, Konammathota, Kovur Town, Sri Potti Sriramulu Nellore District.
D2. Mugada Ravi Babu, S/o Late **Satyanarayana,** residing at Door No.4-1-481/A45, Konammathota, Kovur Town, Sri Potti Sriramulu Nellore District.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే10-09-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

Sk. Yasdani, B.Com., L.L.B.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **94403 90245**

In the Court of the Principal Junior Civil Judge : Nellore
O.S.No. 843 / 2024

Canara Bank, Dargamitta Branch, Erstwhile **Syndicate Bank,** Nellore, Represented by its **Branch Manager** - Plaintiff
Vs
1. Nakka Sivaji and another - Defendants

Notice

To,
D2. Vengapati Vinay Kumar,
S/o **Sankaraiah,** residing at D.No.25-2-4, 1st Lane, SBI Colony, A.K. Nagar, Nellore SPSR Nellore District.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే08-09-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

Sk. Yasdani, B.Com., L.L.B.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **94403 90245**

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore
O.S.No. 293 / 2020

Indian Bank, Nellore Branch, Trunk Road, Nellore, Represented by its **Branch Manager** - Plaintiff
Vs
1. Akshaya Kumar Sahu and another - Defendants

Notice

To,
D1. Akshaya Kumar Sahu,
S/o **Mochiram Sahu,** Panchugaon,
Khodra Panchugoan, Odisha-752035.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే01-09-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

Sk. Yasdani, B.Com., L.L.B.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **94403 90245**

రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

ప్రజాశక్తి-నెల్లూరు: జాతీయ రహదారి 67 భూములు కోల్పోతున్న రైతులకు మెరుగైన నష్టపరిహారం చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేసింది. గురువారం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భూ నిర్వాసిత రైతులు జాతీయ రహదారి 67 నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు మెరుగైన నష్టపరిహారం అందించాలని కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య మాట్లాడుతూ భారత్ మాల పేరుతో జిల్లాలో 108 కిలోమీటర్లు జాతీయ రహదారి నిర్మాణం జరుగుతుందని తెలిపారు. అందుకోసం ఆరు మండలాల్లో 38 గ్రామాల్లో 980 ఎకరాల భూమి సేకరణ జరుగుతుందన్నారు. ఈ క్రమంలో భూములు కోల్పోతున్న రైతులకు సరైన నష్టపరిహారం ఇవ్వడం లేదన్నారు. నామమాత్రంగా నష్టపరిహారం చెల్లిస్తున్నారన్నారు. వాస్తవంగా 2013 భూ సేకరణ చట్ట ప్రకారంగా బహిరంగ మార్కెట్ విలువ ను బట్టి అంతకు మూడు వంతులు కలిపి ఇవ్వాలని చట్టం ఉన్న ఎక్కడ అమలు చేయకుండా నామమాత్రం నష్టపరిహారం చెల్లించి భూసేకరణ అధికారులు చేతులు దులుపుకున్నారన్నారు. ఇంకా కొన్ని మండలాల్లో అసలు నష్టపరిహారం చెల్లించలేదన్నారు. రైతులు కలెక్టర్‌ను కలిసి విన్నవించు కున్నారు. కలెక్టర్ ఆర్బిట్రేషన్ పిటిషన్ వేసుకోండి పెంచి ఇస్తామని చెప్పారన్నారు. ఇప్పటికే అనేక గ్రామాల్లో రైతులు ఆర్పిటేషన్ పిటీషన్ వేసుకొని రెండు సంవత్సరాలు గడిచిన ఇప్పటివరకు విచారణ జరపలేదన్నారు. తక్షణమే విచారణ జరిపి మెరుగైన నష్టపరిహారం చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమరాజు, నిర్వాసిత రైతులు ఆదిశేషయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నైపుణ్యాభివృద్ధిపై శిక్షణ

ప్రజాశక్తి -నెల్లూరు సంక్షేమం: షెడ్యూల్డ్ కులాల వారికి నైపుణ్యాభివృద్ధిపై శిక్షణిచ్చేందుకు షెడ్యూల్డ్ కులాల సేవా సహకార సంఘం శిక్షణ కార్యక్రమం చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో జిల్లాలోని షెడ్యూల్డ్ కులాలు మగవారు(5), ఆడువారు(5) మందిని ఎంచుకున్నారు. ఎంచుకోబడిన వారికి నెల్లూరు ఏపీఎస్ఆర్టీసీ పరిధిలో భారీ వాహనాల డ్రైవింగ్ శిక్షణ ఇవ్వబోతున్నారు. ఈ శిక్షణకు ఒక్కొక్కరికి 20 వేల రూపాయలు ఎస్సీ కార్పొరేషన్ నుండి ఏపీఎస్ఆర్టీసీ వారికి చెల్లించబడుతుంది. ఈ శిక్షణకు దరఖాస్తు చేసుకునేవారు ఎస్సీలకు చెందిన వారై ఉండాలి.

ఆలోచనలను పెంపొందించుకోవాలి

ప్రజాశక్తి-కోవూరు: ఇంజినీరింగ్ చదివే విద్యార్థులు సృజనాత్మకమైన ఆలోచనలను పెంపొందించుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ వి. సురేష్ బాబు తెలిపారు. మండలంలోని గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం కళాశాల సైన్స్ అండ్ హ్యుమానిటీ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు మోటివేషన్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి మానవుని మెదడులో కుడివైపు ఉద్వేగాలు, మానవ సహజమైన భావాలు, సున్నితమైన ప్రతి స్పందనలు ఉంటాయన్నారు. మెదడు ఎడమ వైపు జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, హేతుబద్ధఆలోచనలు, ఊహ శక్తి ఉంటాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులు తమ మేధా శక్తికి మరింత పదును పెట్టుకోవాలని సూచించారు. అనవసరమైన భయాలను సందేహాలను వదిలి దృఢమైన ఆత్మజ్వాసంతో జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొని విజయం సాధించాలని పిలుపునిచ్చారు. కళాశాల ఎస్అండ్ ఎస్ విభాగాధిపతి డాక్టర్ పీఎం కిషోర్ మాట్లాడుతూ ఇటువంటి మోటివేషన్ కార్యక్రమాల వలన విద్యార్థుల్లో దాగి ఉన్న అనేక శక్తులు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం మోటివేటర్ డాక్టర్ సురేష్ బాబును శాలువాతో సత్కరించారు.

ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-అనంతసాగరం

ఆటోకార్మికులకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలని ఆటో కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మారుబోయిన రాజా పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం మండల కేంద్రంలోని యుటిఎఫ్ కార్యాలయంలో ఆటో కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ నాగలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15వ తేదీ నుండి అమలు చేసిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆటోలో ప్రయాణించే వారు తగ్గిపోయారని, రోజుకు డీజిల్ ఆటో ఖర్చులు పోను రూ.200 మిగులుతున్నాయని వాటితో కుటుంబాలు ఎలా పోషించుకోవాలన్నారు. వాహన మిత్ర ద్వారా ప్రతి ఆటో కార్మికుడికి సంవత్సరానికి రూ.25వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మంత్రి నారా లోకేష్ పాదయాత్ర సందర్భంగా ఆటో కార్మికులతో నడిచి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని చెప్పారు కానీ ఇంత వరకు అమలు చేయలేదన్నారు. ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నూతన మోటార్ చట్టం రద్దు చేయాలని, సబ్సిడీతో ఆటోలు ఇవ్వాలని, పాత పద్ధతి లోనే డ్రైవర్ లైసెన్సు ఇవ్వాలన్నారు. అనంతరం 19మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆటో కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులుగా అన్వర్ బాషా, అధ్యక్షుడుగా నాయబ్ జానీ, కార్యదర్శి మస్తాన్ లను ఎన్నుకున్నారు. అనంతరం బస్టాడ్ సెంటర్ నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి అన్వర్‌బాషా, జానీ, మస్తాన్, రాజా, శ్రీహరి, జిలానీ, మునీర్, అహ్మద్, సుబహాని, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

కౌలురైతుసంఘం మహాసభ

ప్రజాశక్తి-ముత్తుకూరు

ఎన్నికైన నూతన కమిటీ

ముత్తుకూరు శ్రామిక భవనంలో ఎపి కౌలు రైతు సంఘం ముత్తుకూరు మండల 2వ మహాసభను నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుళ్లూరు గోపాల్ పాల్గొన్నారు. అనంతరం 9 మందితో మండల కౌలు రైతు సంఘంను ఎన్నికున్నారు. 2 చంతాటి రవి (అధ్యక్షులు), పట్టాన్ చాన్ భాష (కార్యదర్శి), కరణం వెంకటసుబ్బయ్య (ఉపాధ్యక్షుడు), మడపర్తి రామకృష్ణ (ఉపాధ్యక్షుడు), ఏం పులురు సీనయ్య (సహాయ కార్యదర్శి), పాకం సుబ్రహ్మణ్యం (సహాయ కార్యదర్శి), ఆవుల ప్రభాకర్ (సభ్యులు), రొయ్యల సురేష్ (సభ్యులు), సుధాకర్ (సభ్యులు) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తుళ్లూరు గోపాల్ మాట్లాడుతూ ఈరోజు రాష్ట్రంలో కౌలు రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి గుర్తింపు కార్డులు మంజూరు చేయాలన్నారు. బ్యాంకులు ఎటువంటి షరతులు లేకుండా రుణాలు మంజూరు చేయాలని, సబ్సిడీ ద్వారా విత్తనాలు యూరియా వంటి వి ప్రభుత్వాలు అందించాలని వారు కోరారు. సెప్టెంబర్ 21వ తేదీన పెనుబల్లిలో జరిగే జిల్లా కౌలు రైతు సంఘం మహాసభను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు గడ్డం అంకయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నక్క రాధయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు బ్రహ్మదేవి మోహన్ రావు, వ్యవసాయ కార్మిక సంఘం ముత్తుకూరు మండల కార్యదర్శి దుంపలు ఏడుకొండలు, ప్రజానాట్యమండలి మండల కార్యదర్శి పట్టపు జయరామయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు పెద్దపూడి వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.



భూ సమస్యలపై ప్రత్యేక గ్రీవెన్స్

ప్రజాశక్తి-మర్రిపాడు

స్థానిక తహశీల్దార్ కార్యాలయం ప్రాంగణంలో ఆత్మకూరు ఆర్డీఓ పావని ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించారు. రైతులు అధిక సంఖ్యలో పాల్గొని తమ భూములకు నోషనల్ నెంబర్ తొలగించి ఖాతా నెంబర్ ఇవ్వాలని, భర్తలు మృతి చెందినప్పుడు వారి పేరు కంప్యూటర్ అడంగల్‌లో తొలగించి కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేయాలని అర్జీలు ఇచ్చారు. కొన్నిచోట్ల పంట పొలాలకు వెళ్లేందుకు దారులు కూడా ఆక్రమించారని ఫిర్యాదులు చేశారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ తహశీల్దార్ అనిల్ కుమార్ యాదవ్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సాయి కిరణ్, ఎంపిడిఒ నాగేశ్వరప్రసాద్, ఎంఇఒ ధనలక్ష్మి, ఎపిఎం బుజ్జమ్మ, హౌసింగ్ ఏఈ రవికుమార్, విఆర్‌ఒలు పాల్గొన్నారు.

ఆధార్ సెంటర్ ఏర్పాటు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండలంలోని కావలి ఎడవల్లి సచివాలయంలో నూతనంగా ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేశామని ఎంపిడిఒ పి.ప్రసన్నకుమారి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఆధార్ సేవలు అనుమసముద్రంపేట మండల పరిధిలోని ఎఎస్‌పేటలో నిలిచిపోయాయని, ఆ ఆధార్ సెంటర్ కూడా మరికొద్ది రోజులలో పునరుద్ధరింప చేస్తామని అంతేకాకుండా మరో రెండుచోట్ల కూడా ఆధార్ సేవలను ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు.

చవితి ఉత్సవాలకు శ్రీకారం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు జేఆర్‌పేట ఎక్స్‌టెన్షన్ ఏరియాలో గురువారం ఉదయం గణేష్ భక్తి మండలి సభ్యులు ధ్వజారోహణతో వినాయక చవితి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ 27వ తేదీ నుండి 3 రోజులపాటు ఘనంగా ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం పూజా కార్యక్రమాలు, తీర్థ ప్రసాదాల వితరణ, మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ జరుపుతామని తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఓబుల్ రెడ్డి, ప్రసాద్ నాయుడు, సురేంద్ర రెడ్డి, సి వి రెడ్డి, ఎన్ శ్రీనివాసులు, జి.రామిరెడ్డి రవీంద్ర కుమార్, పద్మనాభరెడ్డి, ఎం వెంకటేశ్వర్లు రెడ్డి, కాజారెడ్డి, అయ్యన్న పి.కృష్ణారెడ్డి, ఎం.రత్నారెడ్డి పి.సుబ్బారెడ్డి, సిహెచ్ వి.కృష్ణారెడ్డి, సిహెచ్ శ్రీనివాసులు నాయుడు, పద్మనాయుడు, కె వెంకటేశ్వర్లు రెడ్డి, ఎం.పెంచలరెడ్డి, కె నరసింహారెడ్డి, వెంకటరమణ చంద్రశేఖర్, ఎన్ రమణయ్య, పి.రఘురాం రెడ్డి, మహిళా భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.

తహశీల్దారు బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి- సీతారాంపురం

నూతన తహశీల్దారుగా గురువారం పాజియా బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన పివి కృష్ణారెడ్డి పొలం విషయంలో పలు ఆరోపణలు రావడంతో ఆయనను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. గతంలో సీతారాంపురంలో డిప్యూటీ తహశీల్దారిగా పనిచేసిన అనుభవంతో ఆమెని ఇక్కడ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు భూ సమస్యలు ఏవైనా ఉంటే నేరుగా తమకు ఫిర్యాదు చేయవచ్చని సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తానన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో సందర్శన

ప్రజాశక్తి-కావలి : జిల్లా మాతా శిశుసంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ హేనాసుజన గురువారం కావలి పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రాలను కావలి ఐసిడిఎస్ సిడిపిఒ సౌజన్యతో కలిసి సందర్శించారు. కావలి పెంకుల ఫ్యాక్టరీ సంగం కేంద్రం, అంబేద్కర్ నగర్ కేంద్రాలను సందర్శించి, అక్కడ బాలింతలకు, గర్భిణులకు, చిన్నారులకు ప్రభుత్వం నుండి అందుతున్న పౌష్టికాహారం, తదితరాలను పరిశీలించారు. వారివెంట ఐసిడిఎస్ సూపర్‌వైజర్ బి.వి. సుభాషిణి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పలుచోట్ల అంగన్‌వాడీల నిరసనలు

కావలిలో..

ప్రజాశక్తి-కావలి : ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం కావలి పట్టణం ఉదయగిరి రోడ్డు సెంటర్లో సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీ వర్కర్లు అండ్ హెల్పర్లు తమ సమస్యల పరిష్కారంకోసం మానవహారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఆ సంఘము గౌరవ అధ్యక్షులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ అంగన్‌వాడీ వర్కర్లకు ఇప్పటి వరకు ఉన్న యాప్‌లను రద్దు చేసి, ఒకే యాప్ విధానాన్ని తీసుకురావాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, 5జి కలిగిన కొత్త ఫోన్లు ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి వై.క్రిష్ణ మోహన్, యూనియన్ అధ్యక్షులు రుక్మిణి కార్యదర్శి కె.సుభాషిణి, నాయకులు జయంతి, ప్రభావతి, విజయలత, రఘురావమ్మ, కళావతి, జ్యోతి, బిందు, తదితరులు పాల్గొన్నారు.

బుచ్చిలో..

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాళెం : అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మానవహారం అంగన్‌వాడీ కార్మికుల కోర్కెల సాధన కోసం బుధవారం బుచ్చిరెడ్డి పాళెం పార్క్ సెంటర్లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు ఎల్ వి శేషమ్మ మాట్లాడుతూ ఎఫ్ఆర్ ఎస్ వల్ల అంగన్‌వాడీ కార్మికులపై పనిభారం పడుతుందని తెలిపారు. సిఐటియు మండల కార్యదర్శి చల్లకొలుసు మల్లికార్జున, షేక్ జానీ బాషా, అంగన్వాడి నాయకులు కవిత, సుమ, అనిత, స్వర్ణ, సుప్రజ, అనూష శివ పార్వతి, రమణమ్మ, కామేశ్వరి, సుజాత, అమర్ సేన తదితరులు పాల్గొన్నారు.

రాపూరులో..

ప్రజాశక్తి-రాపూరు : రాపూరు ప్రాజెక్ట్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో అంగన్వాడి రాపూర్ ప్రాజెక్ట్ కమిటీ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌కె రెహానా బేగం మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు వేతనం అమలు చేయాలని, ఎఫ్ఆర్ ఎస్ యాప్ రద్దుచేసి ఒకే యాప్ కొనసాగించాలని తెలియజేశారు. అనంతరం అంగన్వాడి ప్రాజెక్ట్ కమిటీ ఎన్నికైంది. అధ్యక్ష కార్యదర్శులుగా పి,సుజాత, ప్రమీలమ్మ, కోశాధికారి, ఎం. జయసుధ, గౌరవ అధ్యక్షులు పి, శ్రీనివాసులు ఎన్నుకోవడం జరిగింది. రాపూర్ ప్రాజెక్ట్ మొత్తం తొమ్మిది సెక్టార్ నుండి 32 మందితో కమిటీని ఎన్నుకున్నారు.

మనుబోలులో..

ప్రజాశక్తి-మనుబోలు : అంగన్వాడీలకు పని భారం పెంచడం మంచి పద్ధతి కాదని సిఐటియు మండల నాయకులు దేవదానం హితవు పలికారు. గురువారం మనుబోలు మండల కేంద్రంలోని బైపాస్ కూడలి వద్ద అంగన్‌వాడీలతో కలిసి నిరసన తెలిపి మానవహారం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఆదిశేషయ్య, అంగన్వాడి యూనియన్ నాయకులు సుగుణమ్మ, శేషమ్మరాజేశ్వరి, మునెమ్మ, గౌరీ, శోభ తదితరులు పాల్గొన్నారు.

కొడవలూరులో..

ప్రజాశక్తి-కొడవలూరు : ఎన్నోయేళ్ల నుంచి అంగన్‌వాడీ వర్కర్స్‌గా పనిచేస్తున్న అంగన్వాడీ వర్కర్స్ కు ప్రభుత్వం కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, అంగన్వాడీ వర్కర్ విజయమ్మ డిమాండ్ చేశారు. . కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెం సెంటర్లో అంగన్వాడీ వర్కర్స్ కోర్కెలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ వర్కర్స్ మానవహారం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ కోరికలు తీర్చాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్ విజయమ్మ మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి నరసింహులు, సిపిఎం మండల కార్యదర్శి ఎస్‌కె మహబూబ్ బాషా, అంగన్వాడీ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

కోవూరులో..

ప్రజాశక్తి-కోవూరు : కోవూరులోని సాయిబాబా గుడి సమీపంలో గురువారం సాయంత్రం కోవూరు మండలానికి సంబంధించిన అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వై. సుజాత మాట్లాడుతూ అంగన్వాడీలను చాలీచాలని జీతాలతో పనిచేస్తున్నారని, దీనిని దృష్టిలో పెట్టుకుని జీతాలు పెంచాలన్నారు. అదేవిధంగా కొత్తగా యాప్లో నమోదు చేసుకునేందుకు ట్యాబ్లు అందజేయాలన్నారు.

గుడ్లూరులో..

ప్రజాశక్తి -గుడ్లూరు : అంగన్‌వాడీ కార్యకర్తలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని మండలం అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు డిమాండు చేశారు. గురువారం గుడ్లూరు బస్టాండ్ సెంటర్లో గుడ్లూరు సెక్టార్ అంగన్‌వాడీ కార్యకర్తలు మానవహారం నిర్వహించారు. జిల్లా అంగన్వాడీ యూనియన్ అధ్యక్షురాలు ఎస్కే పద్మజ, అమర గీత, కె వెంకయ్య పాల్గొన్నారు.

ఎఎస్‌పేటలో..

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండల పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లందరూ కలిసి, సంక్షేమ పథకాలు అమలు చేయాలంటూ స్థానిక నగారాఖాన్ సెంటర్ నుండి ఆత్మకూరు బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ అనంతరం మానవహారంగా ఏర్పడి నిరసన వ్యక్తం చేశారు. ఈ మానవహారంలో రాష్ట్ర కౌలు రైతు సంఘం నాయకులు లక్ష్మీపతి మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా కాకుండా సంక్షేమ పథకాలు అన్నిటినీ అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నిస్సార్ అహ్మద్, రైతుసంఘం మండల అధ్యక్షులు దిలియార్, అంగన్‌వాడీ టీచర్లు విజయలక్ష్మి, రూతమ్మ, అరుణ, సావిత్రి, ఇందిరా, అంగన్‌వాడీ హెల్పర్లు, తదితరులు పాల్గొన్నారు.

జలదంకిలో..

ప్రజాశక్తి-జలదంకి : అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ రాష్ట్ర యూనియన్ సిఐటియు పిలుపుమేరకు గురువారం మండల కేంద్రంలో వర్కర్స్ అండ్ హెల్పర్స్ బస్టాండ్ సెంటర్లో మానవహారం నిర్మించి వారి కనీస కోరికలు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు. గత సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు పరచాలని రైతు సంఘం జిల్లా నాయకులు గడ్డం మాల్యాద్రి, మండల నాయకులు రావి మాల్యాద్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు సుకన్య తిరుపతమ్మ తదితరులు మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్మికులు, రాబోయే పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు.

వరికుంటపాడులో..

ప్రజాశక్తి-వరికుంటపాడు : ఎఫ్ఆర్ఎస్ రద్దుచేసి వేతనాలు పెంచాలని అంగన్‌వాడీ కార్యకర్తలు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రమైన వరికుంటపాడులో అంగన్‌వాడీ కార్యకర్తలు మానవహారం నిర్వహించి ఆందోళన చేపట్టారు.

బిట్రగుంటలో..

ప్రజాశక్తి-బిట్రగుంట : అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని జిల్లా వ్యవసాయ కమిటీ సభ్యులు తాళ్లూరు మాల్యాద్రి డిమాండ్ చేశారు. మండల ఎంపిడిఒ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు ఆయాలు మానవహారం ఏర్పాటు చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తాళ్లూరి మాల్యాద్రి, బోగోలు మండల సీనియర్ సిపిఎం నాయకులు తుమ్మల వెంకయ్య మాట్లాడారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ అధ్యక్షురాలు షేక్ రజియా, భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి షేక్ బాదుల్లా, అంగన్‌వాడీలు, ఆయాలు పాల్గొన్నారు.

ఉదయగిరిలో..

ప్రజాశక్తి - ఉదయగిరి : ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు గురువారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ముందుగా ప్రాజెక్టు కార్యాలయానికి వెళ్లి తమకు ప్రభుత్వం ఇచ్చిన సెల్ ఫోన్‌లను వెనక్కి ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు కోడె రమణయ్య, అంగన్‌వాడీలు మాట్లాడారు.

న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి-కావలి

వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా గురువారం అక్కడ వృద్ధులకు ఎలాంటి ఆసరాలు, చట్టాలున్నాయనే అంశాలపై కావలి మండల న్యాయ సేవాధికారిక సంస్థ ఛైర్మన్ ఎ.గీతావాణి ఆదేశాల మేరకు కావలి మండల లీగల్ ఎయిడ్ మెంబెర్, న్యాయవాది ఐ.సాయిప్రసాద్ అక్కడ వున్న ఎస్.సి. కాలనీ ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా పెద్దల పట్ల గౌరవంగా వుండాలి అని వారిని కించపరచడం, చులకన చేయకూడదన్నారు. కాలనీలో వున్న పిల్లలు అందరిని బడికి పంపించాలి అని, సమాజంలో గౌరవంగా జీవించాలని సాయి ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాది జి.నరేష్, 11వ వార్డు వెల్ఫేర్ సెక్రటరి కె.వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహాలను అడ్డుకోవాలి

ప్రజాశక్తి-కావలి : బాల్యవివాహాల నిర్మూలన కోసం గురువారం జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, మాతా శిశుసంక్షేమ శాఖల ఆధ్వర్యంలో కావలి డివిజన్ స్థాయిలో అధికారులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం స్థానిక ఆర్.డి.ఒ. కార్యాలయ సమావేశ మందిరంలో ఆర్.డి.ఒ. ఎం.సన్నీ వంశీకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా శిక్షణకు సంబంధించి తయారు చేసిన కరదీపిక (పుస్తకాలు)లను అధికారులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కావలి డి.ఎస్.పి. శ్రీధర్, ఆర్.డి.ఒ., మునిసిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్, జిల్లా ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్ట్ డైరెక్టర్ హేనా సుజన, జిల్లా చైల్డ్ ఆఫీసర్ సురేష్ మాట్లాడుతూ బాల్యవివాహాలను నిర్మూలించాలని, అందుకోసం ఉన్న చట్టాలు గురించి తెలియజేసేందుకు, అన్నిశాఖల అధికారులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమంను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని కావలి, వింజమూరు సిడిపిఒలు సౌజన్య, సిహెచ్.పద్మజకుమారి, ట్రైనర్లు అధికారులకు బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. ప్రొజెక్టర్ ద్వారా పలు రకాల బాల్య వివాహాల గురించి తెలియజేశారు. కార్యక్రమంలో డివిజన్‌లోని 10 మండలాలకు చెందిన రెవిన్యూ, ఐసిడిఎస్, పోలీస్, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ ఎంఎల్‌ఎ రామిరెడ్డి దిష్టిబొమ్మలు దగ్ధం

ప్రజాశక్తి-కావలి

కావలి ఎంఎల్‌ఎ కావ్య కృష్ణారెడ్డిపై హత్యాయత్నానికి ప్రయత్నించిన మాజీ ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని కావలి టిడిపి సీనియర్ నాయకులు కద్దగుంట మధుబాబు నాయుడు డిమాండ్ చేశారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 26, 29 వార్డులలో టిడిపి నాయకులు కలిసి సంయుక్తంగా జనతా పేటలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మధుబాబునాయుడు మాట్లాడుతూ కావలి అభివృద్ధి ఫలాలు అందించి, అవినీతి లేకుండా పాలన చేస్తున్న ఎమ్మెల్యే కావ్య కష్ణారెడ్డి పై హత్యాయత్నానికి ఉసికొల్పడం మాజీ ఎంఎల్‌ఎకు తగదన్నారు. నెల్లూరు నుంచి ప్రయివేట్ వ్యక్తులను తీసుకువచ్చి డ్రోన్ కెమెరా ఎగరవేసి, హత్య చేసేందుకు, తన సొంత మనుషులను అన్నవరంకు పంపించడం ఎంతవరకు సమంజసమన్నారు. కావలిలో హత్య రాజకీయాలు కొత్తగా నేర్పిస్తున్నారని దుయ్యబట్టారు. ఇటీవల కాలంలో తుమ్మలపెంట పరిధిలో పైలాన్ శిలాఫలకాలను ధ్వంసం చేసి, తెలుగుదేశం పార్టీపై నెట్టేందుకు కుయుక్తులు పన్ని విఫలం కావడంతో ఏమి చేసినా ఎంఎల్‌ఎ కావ్య అడ్డువస్తున్నాడని, ఒకేసారి హత్య చేస్తే, తనకు అడ్డు ఉండదని భావించినట్టు ఉన్నారు. పరారీలో ఉన్న ముగ్గురు నిందితులను వెంటనే అరెస్టు చేయాలని పోలీసులను కోరారు. అరెస్టులు చేయకపోతే నిరసన దీక్షలు జరుగుతుంటాయన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్యవైశ్య సంఘ కార్పొరేషన్ డైరెక్టర్ తటవర్తి వాసు మాట్లాడుతూ కావలిలో హత్య రాజకీయాలు ఎప్పుడు లేవని కొత్త పందాలు మాజీ ఎంఎల్‌ఎ తీసుకొచ్చారన్నారు. ఇటువంటి చర్యలు చేపడితే వైసిపికి తీవ్ర గుణపాఠం చెప్తామన్నారు. ఈ సందర్భంగా 26వవార్డు టిడిపి అధ్యక్షుడు గంగినేని వెంకటేశ్వర నాయుడు మాట్లాడుతూ ఇప్పటివరకు ఎంఎల్‌ఎపై దాడి చేసేందుకు ఎత్తించిన ఘటనలు ఏమీ లేవని, కొత్తపందేలు సృష్టించి అభివృద్ధి ప్రదాత ఎంఎల్‌ఎ కావ్య కృష్ణారెడ్డిని అంతమొందించేందుకు ప్రతాప్‌రెడ్డి కుట్రలు చేయడం దారుణమన్నారు. టిడిపి అధికారం ఉన్నప్పుడు ఏ నాయకుడిపై అక్రమ కేసులు బనాయించలేదని, ఇబ్బంది పెట్టిన సందర్భాలు కూడా లేవని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు 29వ వార్డు మాజీ కౌన్సిలర్ సురే మదన్ మోహన్ రెడ్డి, బొట్లగుంట హరిబాబు, డాక శ్రీనివాసుల రెడ్డి, వల్లూరి మహేష్ నాయుడు, పెనుమల్లి అశోక్, సాయి, చెన్నకేశవులు, కౌశిక్, బాలకృష్ణ, పవన్, మహేష్, నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : కావలి ఎంఎల్‌ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డిపై మాజీ ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి ముఖ్య అనుచరులు హత్యాయత్నం చేసినందుకు నిరసనగా గురువారం స్థానిక కృష్ణుడి బొమ్మ సెంటర్‌లో రామిరెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. ఎంఎల్‌ఎను హతమార్చేందుకు మాజీ ఎంఎల్‌ఎ ప్రతాప్ కుమార్ రెడ్డి అనుచరులు మారణాయుధాలతో రెక్కీ నిర్వహిస్తూ పోలీసులకు పట్టుబడటం జరిగింది. ఇలాంటి అమాన వీయమైన సంఘటనను నిరసిస్తూ, ఖండిస్తూ గురువారం సాయంత్రం కావలి పాతవూరు కృష్ణుడు బొమ్మ సెంటర్‌లో టిడిపి నాయకులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. భారీగా పాల్గొన్న టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : వైసిపి మాజీ ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అనుచరులు ఎంఎల్‌ఎ కృష్ణారెడ్డి కదలికలను డ్రోన్ ద్వారా చిత్రీకరించి అంతమొందించేందుకు ప్రయత్నించాడానికి నిరసనగా రామిరెడ్డి దిష్టిబొమ్మను మండల టిడిపి కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బోగోల్ బజార్ సెంటర్‌లో టిడిపి నాయకులు తగలబెట్టారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు, నాగులవరం పిఎసిఎస్ ఛైర్మన్ చిలకపాటి వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్ల రెడ్డి, బంక ఫిలిప్, గోచిపాతల సంజయ్ మనోహర్, శుభాన్ని, శ్యాంసుందర్, జయానందం, వినోద్, క్రాంతి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-దగదర్తి : మాజీ ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని మండలం టిడిపి ఇన్‌ఛార్జ్ పమిడి రవికుమార్ చౌదరి అన్నారు. రెండు రోజుల క్రితం కావలి ఎంఎల్‌ఎ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి అన్నవరం క్వారీలో మాజీ ఎంఎల్‌ఎ కొంతమందిని రౌడీలను తీసుకువచ్చి తన అనుచరులతో డ్రోన్ కెమెరా ద్వారా ఎంఎల్‌ఎ కృష్ణారెడ్డి ఆచూకీ తెలుసుకొని హత్య చేయించాలనుకోవడం దుర్మార్గపు చర్య అన్నారు. దానికి నిరసనగా దగదర్తి కెనరా బ్యాంక్ దగ్గర నుంచి ఎల్లిపోడు రోడ్డు వరకు రామిరెడ్డి దిష్టిబొమ్మతో భారీ శవయాత్ర చేసి దహనం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెన్షన్ల తొలగింపు దుర్మార్గం..

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలో అర్హులైన వికలాంగుల పెన్షన్‌లు తొలగించడం అన్యాయమని వైసిపి మండల యువజన అధ్యక్షులు చంద్ర నారాయణ స్వామి ఎంపిడిఓ కార్యాలయం ఎదుట దివ్యాంగులతో కలసి నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వికలాంగుల పెన్షన్‌లు రీవెరిఫికేషన్ పేరుతో మండలంలో 117 పెన్షన్‌లు తొలగించారన్నారు. తొలిగించిన వారందరూ అర్హులైన వికలాంగులను, పెన్షన్లు తొలగించాలని దురుద్దేశంతో వికలాంగుల అర్హత శాతం తగ్గించి వారి పెన్షన్‌లు తొలగించడం జరిగిందన్నారు. ప్రస్తుతం అనర్హులుగా పెన్షన్ తొలగించిన వికలాంగులు 2014 సంవత్సరం టిడిపి ప్రభుత్వం నుండి పెన్షన్ లు తీసుకుంటున్నారని, రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్‌లు తొలగించిన వారికి పునఃపరిశీలన చేసి ప్రతి దివ్యాంగునికి పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దివ్యాంగులు పాల్గొన్నారు.

తొలగించిన పెన్షన్లకు అప్పీ చేసుకోవాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు గ్రామీణ మండలంలో మొత్తం 4861 పెన్షన్లు వివిధ కేటగిరీల కింద పంపిణీ చేస్తున్నామని అందులో కొన్నింటిని రద్దు చేశామని ఎంపిడిఓ రఫీఖాన్ ప్రకటనలో తెలిపారు. పింఛన్‌దారులు తమకు అర్హతలున్నాయి అనుకుంటే అప్పీలు నిమిత్తం మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆత్మకూరు వారికి తమ అర్జీ, ఆధార్ కార్డు, సదరన్ సర్టిఫికెట్, రద్దు పరచబడిన నోటీసును జతచేసి సమర్పిస్తే పునఃపరిశీలనకు తదుపరి చర్యలు చేపట్టబడునని తెలియజేశారు.

టిడిపి నేతల సమావేశం

ప్రజాశక్తి-బిట్రగుంట

కావలి ఎంఎల్‌ఎ కావ్య కృష్ణారెడ్డి హత్యాయత్నా ఘటనను నిరసిస్తూ బోగోలు టిడిపి కార్యాలయంలో మండల కన్వీనర్ నాగేశ్వరరావు విలేకరి సమావేశం నిర్వహించారు. ఉదయగిరి నియోజకవర్గంలో ఉన్న కావ్య కృష్ణారెడ్డి ఆస్తులపైన డ్రోన్ చిత్రీకరణలు చేయడం సబబు కాదని మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు మాట్లాడారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు లేళ్లపల్లి సుధీర్, నాగులవరం వ్యవసాయ కమిటీ ఛైర్మన్ చిలకపాటి వెంకటేశ్వర్లు, ఎర్రం శ్రీనివాస్ రెడ్డి, కాండ్ర రఘురాం నాయుడు, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-వరికుంటపాడు

టివిఎస్ ఎక్సెల్ మోటార్ సైకిల్‌ను బొలెరో వాహనం ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని భోగ్యంవారిపల్లి జాతీయ రహదారిపై గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. మా టూర్ నుంచి మదనపల్లికి వెళుతున్న బొలేరో వ్యాను తిమ్మారెడ్డిపల్లి చెరువు వద్ద గడ్డిమోపు తీసుకొని రహదారి దాటుతుండగా వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో టివిఎస్ ఎక్సెల్ మోటార్ సైకిల్‌పై వెళుతున్న దేవరపు మాలకొండయ్య తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రుడుని వైద్యశాలకు తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరిస్తున్నారు.

అధికారులు నిజాయతీగా వ్యవహరించాలి

ప్రజాశక్తి-బిట్రగుంట

కావలిలో జరుగుతున్న వరుస సంఘటనలపై అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని వైసిపి కన్వీనర్ మద్దిబోయిన రఘు పేర్కొన్నారు. గురువారం వైసిపి కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించిన అనంతరం వైసిపి మండల అధ్యక్షుడు మద్దిబోయిన రఘు మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి మద్దిబోయిన కీర్తన, ఎంపిపి మేకల సుజాత, జిల్లా నాయకులు మేకల శ్రీను, ఏకే సుందర్ రాజ్, వరుణ్, తోటపల్లి సాగర్, కళ్యాణ్, పాపయ్య, ఎంపిటిసిలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

రహదారి ఆక్రమణపై ఫిర్యాదు

ప్రజాశక్తి-సీతారాంపురం

ఫిర్యాదు చేస్తున్న గ్రామస్తులు

మండల పరిధిలోని గుండుపల్లె గ్రామపంచాయతీ పబ్బులేటి పల్లె గ్రామంలో సంతరించుకున్న పెత్తం దారులు అరాచకానికి ఎస్టి వాసులు బలి అవుతున్నారు. కనీసం తాము నడవడానికి కూడా దారి లేకుండా ఆక్రమించుకున్నారని గురువారం తహశీల్దార్‌కు కొందరు మహిళలు ఫిర్యాదు చేశారు.ఆ గ్రామంలోని సర్వే నెంబర్ 140 ప్రభుత్వ భూమిలో తాము 1986 నుంచి దాదాపు 40 కుటుంబాలు నివసిస్తూ ఆ దారిని వాడుకోవడం జరిగిందన్నారు. ఇప్పుడు ఒక వ్యక్తి తాను ఆధీనంలోకి తీసుకొని తమను ఆ దారిన నడవకుండా ఇబ్బంది పెడుతున్నారని ఆగ్రకులం, గనుక తాము, చెప్పిందే వేదం, శాసనమన్నట్లు ప్రవర్తిస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి జిల్లా అధికారులు, మండల అధికారులు న్యాయం చేయాలని కోరుకుంటున్నారు.

రూ.10వేలు ఆర్థికసాయం

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని వెంకట్రావుపల్లి గిరిజన కుటుంబ ఆవేదనను సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న డాక్టర్ విజం దొరసానమ్మ ఛారిటబుల్ ట్రస్టు అధినేత, ఎస్‌వి ప్రజావైద్యశాల ఎమ్‌డి డాక్టర్ జాగర్లమూడి ప్రణీత్ సహదయంతో స్పందించారు. తమ ట్రస్టు తరపున హెడ్రోసెఫాలిస్‌తో బాధపడుతున్న చిన్నారి పోలమ్మకు, వారి కుటుంబానికి తమ డాక్టర్ విజం దొరసానమ్మ ఛారిటబుల్ ట్రస్టు తరపున రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని గురువారం ట్రస్టుసభ్యులు డాక్టర్ కుమార్, తోడేటి అశోక్, రహీం తదితరుల ద్వారా వారికి అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు డాక్టర్ కుమార్ మాట్లాడుతూ తమ విజం దొరసానమ్మ ఛారిటబుల్ ట్రస్టు తరపున డాక్టర్ ప్రణీత్ ఎన్నో కుటుంబాలకు ఆర్థిక చేయూతనందించారని, సోషల్ మీడియా ద్వారా విలేకరి దేవరకొండ శ్రీనివాసులు వీరి కుటుంబం గురించి తెలియచేయడంతో ఆయన స్పందించి ట్రస్టు తరపున సహకారం అందించారని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా వారి కుటుంబానికి ఏదైనా అవసరమొస్తే ఆదుకునేలా చూసేలా చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు.

ఆర్థికసాయం చేస్తున్న ట్రస్ట్ సభ్యులు

మహారాజశ్రీ ఒంగోలు అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
HMOP No: 113/2024
Between:
గోర్ల అమల ...పిటీషనర్
మరియు
గోర్ల నవీన్ ...రెస్పాండెంట్
To.
గోర్ల నవీన్, S/o. కోటేశ్వరరావు, వయస్సు 32 సంవత్సరాలు, బేల్దారు మేస్త్రి, R/o. కొత్తపేట పోస్టు మరియు గ్రామము, గుడ్లూరు మండలం, ప్రకాశం జిల్లా, పిన్: 523281.
పై నెంబరు పిటీషన్‌లో కోర్టు వారు నీకు నోటీసులు పంపగా నీవు తీసుకొనక కాలయాపన చేయుచున్నావు. కావున కోర్టు వారు నీకు నోటీసు నిమిత్తం తేది: 10.09.2025కి వాయిదా వేసి ఉన్నారు. ఆరోజు ఉదయం 10.30 గంటలకు పై తెలిపిన కోర్టులో నీవు స్వయంగా గానీ లేదా నీ ప్లీడరుగారి ద్వారా గానీ హాజరై సంజాయిషీ తెలుపుకొనవలెను. లేనియెడల కోర్టు వారు కేసు నీ పరోక్షమున తీర్మానించబడును.
// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
ఇట్లు
లింగాల కోటేశ్వరరావు,
కుంచె సాయిరాం,
అడ్వకేట్స్, జిల్లా కోర్టు ఎదురు,
సెల్: 9440427689.

శిక్షణకు దరఖాస్తులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమం ద్వారా 25వ తేదీ నుండి 20 రోజుల పాటు యువ పారిశ్రామికవేత్తలకు శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆర్‌డిఓ భూమిరెడ్డి పావని గురువారం ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన యువత, నిరుద్యోగులు, కొత్తగా వ్యాపారాన్ని ప్రారంభించాలనుకునే వారు వ్యాపార నైపుణ్యాలు పెంచుకోవాలనే అభిలాష గల యువతీ యువకులు మండల కార్యాలయంలో ఎపిఎంలను, ఎంపిడిఓ, మెప్మా వారిని సంప్రదించి శిక్షణకు పేరు నమోదు చేసుకోవాలన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని యువతీ యువకుల స్కిల్ డెవలప్ మెంట్ ట్రెనింగ్ ప్రోగ్రాంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విద్యా ఉపకరణాలు వితరణ

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం నివాసులు వృత్తిరీత్యా నెల్లూరులో సబ్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఒట్టూరు. శ్రీనివాసులు - నీరజ దంపతులు ఆస్ట్రేలియాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్న వారి పెద్దకుమారుడు ఒట్టూరు.అర్జున్ జన్మదినం సందర్భంగా సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఆత్మకూరు కల్లయ్య అధ్యక్షతన కావలి రూరల్ ఒట్టూరు గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు నోటు పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాలప్రధానోపాధ్యాయులు కె.వేణుగోపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు డి. శ్రీలలిత, సిహెచ్.శ్రీనివాసులు, కె.నరసింహారావు, జి.ఫ్రాంక్లిన్ ఇతర ఉపాధ్యాయులు, సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా జనసేన నేత జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ జన్మదిన వేడుకను గురువారం ఘనంగా నిర్వహించారు. తొలుత స్థానిక బొమ్మ కూడలిలో బాణాసంచా కాల్చి, అభిమానులు డ్యాన్స్‌లు వేస్తూ, డీజే మ్యూజిక్ తో వేడుకను ఘనంగా నిర్వహించారు. అభిమానులు ఆయన భారీ ఎత్తుగల కటౌట్‌ను ఏర్పాటు చేసి పాలాభిషేకం నిర్వహించి అభిమానాన్ని చాటారు. రంగురంగుల లైట్ల అలంకరణ మధ్య రోడ్ షో మొత్తం పండుగ వాతావరణాన్ని తలపించాయి. ప్రత్యేకంగా సిద్ధం చేసిన 100 కిలోల భారీ కేక్‌ను కిషోర్ అభిమానులు కట్ చేసి సంబరాలు జరిపారు. భారీ సంఖ్యలో అభిమానులు పాల్గొని ఈ వేడుకను వైభవంగా నిర్వహించారు. గజమాలలతో కిషోర్ ను సత్కరించారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ తనపై అభిమానుల అభిమానం వెలకట్టలేనిదని ఆనందాన్ని వ్యక్తం చేశారు.

23న సర్టిఫికెట్ల పరిశీలన

ప్రజాశక్తి-నెల్లూరు : కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు ఈనెల 23న సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ఉంటుందని ఎస్పి జి.కృష్ణకాంత్ పేర్కొన్నారు. గురువారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడారు. ఇటీవల కానిస్టేబుళ్ళ ఉద్యోగాలకు ఎంపికైనవారు శనివారం పెరేడ్ గ్రౌండ్ లోని ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ వద్దకు ఉదయ 9.00 గంటలకు హాజరుకావాలన్నారు.

అభివృద్ధి లక్ష్యాల సాధనపై ప్రత్యేక దృష్టి : కలెక్టర్

ప్రజాశక్తి నెల్లూరు : జిల్లాలోని ప్రభుత్వ శాఖల్లో నిర్దేశించిన అభివద్ధి లక్ష్యాలు సాధించేందుకు ప్రత్యేక దృష్టిసారించినట్లు కలెక్టర్ ఆనంద్ తెలిపారు. గురువారం అమరావతి సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ జిల్లాకలెక్టర్లతో పలు అంశాలపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సుకు కలెక్టరేట్‌లోని శంకరన్ హాలు నుంచి కలెక్టర్ ఆనంద్, జిల్లాస్థాయి అధికారులు హాజరయ్యారు.కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ శాఖల్లో ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అభివద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రతి శాఖకు లక్ష్యాలను నిర్దేశించి పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో విద్యుత్, ఇరిగేషన్ ఎస్ఈలు విజయన్, దేశ్‌నాయక్, ఐసిడిఎస్ పిడి హేనా సుజన్, సిపివో నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం

ప్రజాశక్తి - లింగసముద్రం : ప్రజల సమస్యలను పరిష్కరించడానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పని చేయాలని సబ్ కలెక్టర్ హిమావంశి చెప్పారు. గురువారం ఆయన కందుకూరు సబ్ కలెక్టర్ గా బాధితులు చేపట్టిన తర్వాత తొలిసారి లింగసముద్రం వచ్చారు. సందర్భంగా మండలంలోని యర్రారెడ్డిపాలెం, గంగపాలెం గ్రామాల్లో పర్యటించారు. ఎల్లారెడ్డి పాలెంలో గ్రేజింగ్ పోరంబోకు భూముల సమస్యను, గంగపాలెం లో ఉన్న భూ సమస్యను పరిశీలించారు. అనంతరం ఆయన తహసిల్దార్ కార్యాలయాన్ని, ఎంపీడీవో కార్యాలయాన్ని తనిఖీ చేశారు. తహసిల్దార్ ఎన్. కోటేశ్వర రావు,ఎంపీడీవో కట్టా శ్రీనివాసులు ,రెవిన్యూ ఇన్స్పెక్టర్ రమణయ్య, సిబ్బంది పాల్గొన్నారు.